GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 07 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# డ్రగ్స్ దందా.. గుట్టు రట్టు

- మహారాష్ట్ర పోలీసుల ఆపరేషన్‌తో ఉలిక్కిపడ్డ తెలంగాణ పోలీసులు
- రాష్ట్రం డ్రగ్స్ తయారీకి అడ్డాగా మారినా పసిగట్టలేకపోవడంపై సర్వత్రా చర్చ
- ఈగల్, హెచ్-న్యూ వంటి రాష్ట్ర దర్యాప్తు సంస్థలు ఉన్నా అక్కరకు రాకపోవడంపై విస్మయం
- నిరంతర నిఘా బదులు నామమాత్ర తనిఖీలకే పోలీసులు పరిమితంఅవుతున్నారన్న విమర్శలు

2లో

హైదరాబాద్: మహారాష్ట్ర పోలీసుల ఆపరేషన్‌లో ఏకంగా రూ. 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడటం తెలంగాణ పోలీసులను ఉలిక్కిపడేలా చేసింది. డ్రగ్స్ తయారీ అడ్డాగా తెలంగాణ మారినా పసిగట్టలేకపోవడం తీవ్ర చర్చకు దారితీస్తోంది. డ్రగ్స్ కట్టడి కోసం ప్రభుత్వం

## బాలాపూర్ గణేశుడి లడ్డూ

# రూ.35 లక్షలు

- కీర్తి రిచ్మండ్ లడ్డూ రూ.2.32 కోట్లు..!
- మాదాపూర్ సాయినగర్ యూత్ అసోసియేషన్ లడ్డూ రూ. 30 లక్షలు
- కూకట్‌పల్లి సేవాలాల్ లడ్డూ 10.20 లక్షలు

2లో





# బైబై గణేశా!..

## ప్రశాంతంగా గణనాథుడి నిమజ్జనం

- 29 వేల మంది పోలీసులు షిఫ్టుల వారీగా విధులు
- విగ్రహాల తరలింపునకు మండప నిర్వాహకులపై ఒత్తిడి
- పోలీసుల అత్యుత్సాహంపై మండిపడ్డ నిర్వాహకులు
- కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీపీ పర్యవేక్షణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ మహానగరంలో గణేశ్ నిమజ్జనం శనివారం ప్రశాంతంగా కొనసాగింది. ఖైరతాబాద్ బడా గణేశ్, బాలాపూర్ వినాయకుడి నిమజ్జనాలతో ట్యాంక్‌బండ్ పరిసరాలన్నీ సందడిగా మారాయి. అడుగడుగునా పోలీసు నిఘా మధ్య గణనాథుడి నిమజ్జన ప్రక్రియ సాగింది. 29 వేల మంది బందోబస్తుతో షిఫ్టుల వారీగా విధులు కేటాయిస్తూ ప్రధాన విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేశారు. గణేశ్ నిమజ్జనం సరళిపై బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్

2లో

# బైబై గణేశా!..

కంట్రోల్ సెంటర్ నుంచి సీసీ కెమెరాల ద్వారా సీపీ సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. శనివారం ఉదయం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు నిమజ్జనాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ మార్గ్, హుస్సేన్‌సాగర్ వద్దే సుమారు 3వేల మంది పోలీసులు విధుల్లో ఉన్నారు. మొత్తం పోలీసు సిబ్బందితో పాటు అదనంగా 3200 మంది ట్రాఫిక్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ప్రతీ విగ్రహం తరలింపు వాహనానికి క్యూఆర్ కోడ్ జారీ చేయగా, ఇతర జిల్లాలు, కమిషనరేట్ల నుంచి వచ్చే వాహనాలకు రంగు స్టిక్కర్లు కేటాయించారు. 250 సీసీ కెమెరాలు, 9 డ్రోన్లతో గస్తీ నిర్వహిస్తున్నామని సీపీ చెప్పారు. ఎన్టీఆర్ మార్గ్‌లో అన్ని శాఖల అధికారులు కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేయగా, ప్రతీ 100 మీటర్ల పరిధిలో మౌంటెడ్ వెహికల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధానమైన ఖైరతాబాద్ బడా గణేశ్ విగ్రహాన్ని ప్రశాంతంగా నిమజ్జనానికి తరలించేందుకు శుక్రవారం కమిటీ నిర్వాహకులతో కలిసి పోలీస్ సిబ్బంది ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. శనివారం ఉదయం 7.41కు శోభాయాత్ర ప్రారంభమవ్వగా, 11.48 గంటలకు ఎన్టీఆర్‌మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్దకు చేరుకున్నది. భక్తుల జయజయధ్వానాల మధ్య ఖైరతాబాద్ గణనాథుడి నిమజ్జన ప్రక్రియ మధ్యాహ్నం 1.45 గంటలకు సంపూర్ణమైంది. అలాగే బాలాపూర్ వినాయకుడి విగ్రహం కూడా మధ్యాహ్నం వరకు చార్మినార్‌ను దాటేసి సాయంత్రం వరకు నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు వెల్లడించారు.

**వడివడిగా నిమజ్జనాలు..**

ఖైరతాబాద్ బడాగణేశ్, బాలాపూర్ గణేశ్ విగ్రహాల శోభాయాత్ర, నిమజ్జనం ప్రక్రియలంతా వడివడిగా మిగతా సాగాయి. ముందుగా అనుకున్నట్లు పక్కాప్రణాళికతో ఖైరతాబాద్ వినాయకుడిని నిమజ్జనం చేశారు. ఆ తర్వాత బాలాపూర్ వినాయకుడు మండపం నుంచి కదిలాడు. డీసీపీ స్నేహమెహ్రా వాహనానికి ముందు నడుస్తూ బాలాపూర్ గణపతిని వడివడిగా నిమజ్జనం వైపు తరలించారు. గతంలో బాలాపూర్ గణేశుడి వెంట వందలాది వినాయక విగ్రహాలు తరలివెళ్తూ వైభవంగా ముందుకు సాగుతుంటే రహదారులన్నీ భక్తిపారవశ్యంతో మురిసిపోయేవి. అయితే పోలీసులు మాత్రం ఈ సారి అందుకు భిన్నంగా బాలాపూర్ గణేషుడిని వేగంగా నిమజ్జనం చేయించడమే లక్ష్యంగా ముందుకు సాగారు. పోలీసులు లాఠీలు పట్టుకొని ముందు నడుస్తుంటే.. వెనుక నుంచి వేగంగా బాలాపూర్ గణేశుడు ముందుకు సాగాడు.

**మండప నిర్వాహకులపై ఒత్తిళ్లు..**

నిమజ్జనం సందర్భంగా పోలీసులు మండపనిర్వాహకులను త్వరగా నిమజ్జనం చేయాలంటూ ఒత్తిడి చేశారు. దీంతో కొందరు సాయంత్రం వరకు నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నా, మరికొందరు మాత్రం సాయంత్రం సమయంలోనే నిమజ్జనానికి తరలించే కార్యక్రమాలను మొదలు పెట్టారు. కొన్నిచోట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడంతో నిర్వాహకులు తాము పూజలు చేసుకోకుండా ఎలా కదిలించాలంటూ వాగ్వాదానికి దిగారు. మరికొన్ని చోట్ల ముందు చెప్పిన రూట్‌లో కాకుండా వేరే రూట్‌లో విగ్రహాలు తీయాలంటూ చెప్పడంతో నిర్వాహకులు తాము మాట్లాడుకున్న వాహనాల నుంచి సమస్య వస్తున్నదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహాలను కదిలించాలంటూ ఒకవైపు ఒత్తిడిచేస్తూనే మరోవైపు రూట్స్ మార్చడంతో అంతా గందరగోళం ఏర్పడింది. ఖైరతాబాద్ బడాగణేశ్‌ను త్వరగా నిమజ్జనం చేయించడం, ఆ తరువాత బాలాపూర్ వినాయకుడి నిమజ్జనం పూర్తయితే నిమజ్జన ప్రక్రియ మొత్తం పూర్తయిందనే భావనలో ఉన్న పోలీసులు.. నగరవ్యాప్తంగా ఈసారి నెలకొల్పిన పెద్ద విగ్రహాల తరలింపులో త్వరగా కదిలించాలనే ఆలోచన తప్ప ఒక ప్రణాళికతో చేయలేదనే విమర్శలు వినిపించాయి. అయితే నిమజ్జనం మొత్తం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవడం కొంత ఊరటనిచ్చింది.

# బాలాపూర్ గణేశుడి లడ్డూ రూ.35 లక్షలు

ఏగణేశ్ పండుగలో అత్యంత కీల క ఘట్టం లడ్డూ వేలం. నవరాత్రులు పూజలు అందుకున్న గణేశుడి లడ్డూను దక్కించుకోవడానికి భక్తులు పోటీపడుతుంటారు. ఏ లడ్డూ ఎంత ధర పలికిందోనని అందరూ ఉత్కంఠగా గమనిస్తుంటారు. అందులో భాగంగానే నగరంలో శనివారం జరిగిన వివిధ వేలం పాటల్లో పలువురు లక్షలు వెచ్చించి విఘ్నేశ్వరుడి లడ్డూను కైవసం చేసుకున్నారు. లడ్డూ వేలం అనగానే మొదట గుర్తొచ్చేది బాలాపూర్ వినాయకుడే. ఈ ఏడాది రూ. 35 లక్షల ధర పలికింది. గత ఏడాది 30.01లక్షలు పలికిన బాలాపూర్ గణనాథుడి లడ్డూను ఈసారి కర్మన్ ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్ గౌడ్ అనే వ్యక్తి రూ. 35 లక్షలు వెచ్చించి చేజిక్కించుకున్నాడు. 1994లో 450 రూపాయల ధర పలికిన బాలాపూర్ లడ్డూ కాలక్రమేణా లక్షల రూపాయలకు చేరింది. ఇక్కడి లడ్డూ వేలం పాట డబ్బులను గ్రామీణాభివృద్ధి కోసం ఉత్సవ సమితి వెచ్చిస్తుంది. కాగా, వేలం పాట కు హాజరైన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. బాలాపూర్‌లో పుట్టిన వాళ్లంతా అదృష్టవంతులేనని అన్నా రు. బాలాపూర్ గణనాథుడు కొలువుదీరిన ఈ మహేశ్వరం నియోజకవర్గానికి తాను ఎమ్మెల్యేగా ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నట్టు ఆమె తెలిపారు. అలాగే మాదాపూర్‌లోని సాయి నగర్ యూత్ అసోసియేషన్ లడ్డూ రూ. 30 లక్షల ధర పలికింది.

**రూ.2.32 కోట్లు..రిచ్మండ్ లడ్డూ..!**

బండ్లగూడ జాగీర్‌లోని కీర్తి రిచ్మండ్ విల్లాకు చెందిన లంబోదరుడి లడ్డూ రూ. 2.32 కోట్లు పలికింది. ఆ విల్లావాసులందరూ ఈ లడ్డూను దక్కించుకున్నారు. సాధారణంగా లడ్డూ వేలానికి ముందర విల్లాస్ నివాసితులను నాలుగు గ్రూపులుగా విభజిస్తారు. వేలంలో అన్ని గ్రూపులు పాల్గొంటాయి. ఎక్కువ ధర పలికిన గ్రూపు లడ్డూను దక్కించుకుంటుంది. మిగిలిన మూడు గ్రూప్ సభ్యులు ఎంత వరకు వేలం పాట పాడారో ఆ సొమ్మును అందిస్తారు. అలా వచ్చిన మొత్తాన్ని లడ్డూ ధరగా నిర్ణయిస్తారు. కాగా, గత ఏడాది రిచ్మండ్ విల్లా లడ్డూ 1.87 కోట్లు పలికింది. కాగా, కూకట్‌పల్లి బాలాజీనగర్ డివిజన్‌లోని గణనాథుడి లడ్డూను రూ. 10 లక్షల 20 వేలకు ఎస్. కృష్ణ నాయక్ దక్కించుకున్నాడు.



# డ్రగ్స్ దందా.. గుట్టు రట్టు

ఏర్పా టు చేసిన ప్రత్యేక దర్యాప్తు సంస్థలైన ఈగల్, హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ)... హైదరాబాద్ నగర పరిసరాల్లోనే ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ తయారీ సంస్థలను ఎందుకు గుర్తించలేకపోతున్నా యన్న ప్రశ్న అందరిలోనూ తలెత్తుతోంది. తెలంగాణలో డ్రగ్స్ వాడకానికి తావు లేదని.. డ్రగ్స్ సరఫరా చేసే/వాడే వారి వెన్నులో వణుకు పుట్టిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుమార్లు, పలు వేదికలపై పదేపదే స్పష్టం చేస్తున్నారు. అయితే మత్తు ముఠాల పనిపట్టేందుకు... డ్రగ్స్, గంజాయిని తరిమికొట్టేందుకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసినా క్షేత్రస్థాయిలో ఫలితాలు ఆశించిన స్థాయిలో లేవనడానికి తాజా ఉదంతమే ఉదాహర ణగా నిలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**మూతపడ్డ పరిశ్రమలే కాదు.. నడుస్తున్న పరిశ్రమలూ అడ్డాలే...**

సాధారణంగా కొన్ని ముఠాలు డ్రగ్స్ తయారీకి నగర శివార్లలోని మూతపడ్డ పరిశ్రమలు, గోదాములను ఎంచుకుంటున్నాయి. వాటిని అద్దెకు తీసుకొని డ్రగ్స్ తయారీ కేంద్రాలుగా మార్చుకుంటున్నాయి. గతంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) సోదాల్లోనూ సంగారెడ్డి, పటాన్‌చెరు, జిన్నారం, జహీరాబాద్, జీడిమెట్ల, బాలానగర్, చర్లపల్లి తదితర ప్రాంతాల్లో ఈ తరహాలో కొన్ని మూతపడ్డ ఫ్యాక్టరీల్లో అల్ప్రాజోలం సహా ఇతర డ్రగ్స్ తయారీని గుర్తించిన ఉదంతాలు ఉన్నాయి. అయితే తాజా ఘటన అంతకుమించి అన్నట్లుగా నిరూపించింది. ఇటీవల కొందరు డ్రగ్స్



తయారీ ఫ్యాక్టరీల యాజమాన్యాలు, అందులో కాస్త సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సిబ్బంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్మగ్లర్లతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని దేశ, విదేశాలకు మాదకద్రవ్యాల ముడిసరుకును చేరవేస్తున్నారు. డైజోఫాం, ఎంఫిటమైన్, ఎండీఎంఏ, ఎక్స్‌టసీ వంటి డ్రగ్స్‌కు మార్కెట్‌లో భారీ డిమాండ్ ఉంది. వాటి తయారీకి అవసరమైన ముడిసరుకును సేకరించి గుట్టుచప్పుడు కాకుండా సింథటిక్ డ్రగ్స్ తయారు చేస్తున్నారు. కమీషన్‌కు ఆశపడే వారిని ఎంచుకొని ఈ తరహా డ్రగ్స్ తయారీకి తెరతీస్తున్నారు. తాజాగా ఒక ల్యాబ్ మాటున మరో డ్రగ్స్ తయారీ ఫ్యాక్టరీని నడుపుతుండడం.. అందులో రూ. కోట్ల విలువైన డ్రగ్స్ తయారవుతుండటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. అయితే గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్‌ను తయారు చేసినా వాటిని ఇక్కడి నుంచే ఇతర ప్రాంతాల్లోని ఏజెంట్లకు చేరవేయక తప్పదు. ప్రైవేటు బస్సులు, కొరియర్ సంస్థల ద్వారా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు తరలిస్తున్నారు.

# యూరియా కొరతను నివారించి తక్షణం రైతులకు సరిపడా యూరియాను అందించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్

**భువనగిరి, సెప్టెంబర్ 06(క్రైమ్ మిర్రర్):** యూరియా కొరతను నివారించి తక్షణమే రైతులకు సరిపడు యూరియాను అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. శనివారం భువనగిరి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆఫీసు ముందు రైతులకు సరిపడును అందించాలని ధర్నా నిర్వహించిన అనంతరం చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి కి మెమోరాండం ఇచ్చినారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు వానాకాలపు పంటకు ముందే వివిధ రకాల ఎరువులు అవసరాన్ని బట్టి తెప్పించుకొని ఎందుకు నిలువ చేసుకోలేదని ప్రశ్నించారు. భువనగిరి మండలం, పట్టణంలో 28 వేల పైగా ఎకరాల భూమిలో 21 వేల ఎకరాల భూమిలో వరి, మిగతా 8 ఎకరాలలో పత్తి, కంది తోపాటు ఇతర పంటలకు సాగు చేసినారని ఈ సాగు చేసిన పంటలకు 2000 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే ఇప్పటికీ 1400 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని మిగతా యూరియా ఎప్పుడొస్తదో రైతుల బాధలు ఎప్పుడు తీరుతాయో అని అన్నారు. కేంద్రప్రభుత్వం నుండి యూరియా రాష్ట్రానికి తీసుకురావడంలో బిజెపి మంత్రులు, ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. షాపుల ముందు గంటల తరబడి రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందించవలసిన యూరియా ప్రైవేటు డీలర్లకు ఎట్లా అందిస్తున్నారని ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు.




ప్రైవేటు డీలర్లు ఒక్కొక్క యూరియా బస్తా పైన రెండు లేదా మూడు వందల రూపాయలకు పైగా అదనంగా తీసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని, అధిక డబ్బులు తీసుకుంటున్న డీలర్లపై చర్యలు తీసుకోని, వారి లైసెన్సులు రద్దు చేయాలని, రైతులకు సరిపడు యూరియాను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సిపిఎం పట్టణ, మండల కార్యదర్శివర్గ సభ్యులు వనం రాజు, బందెల ఎల్లయ్య, కొండ అశోక్, కమిటీ సభ్యులు పర్వతి బాలకృష్ణ, వల్దాస్ అంజయ్య, బస్వాపురం గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు, నాయకులు కొత్త లక్ష్మయ్య, వల్దాసు వెంకటేష్, గాదె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణానికి చెందిన బాలయ్య అనే వ్యక్తి తన కొడుకు బీరయ్య చేతిలో హత్యకు గురయ్యాడు. శనివారం బాలయ్య కుటుంబ సభ్యులను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో పరామర్శించారు. అదేవిధంగా ఆస్పత్రిలో వివిధ గ్రామాలకు చెందిన పాముకాటు గురైన చికిత్స పొందుతున్న యువకులను పరామర్శించి ఆరోగ్యం జాగ్రత్త చూసుకోవాలని అదేవిధంగా మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ సమాజంలో ఇలాంటి సంఘటనలు ఇలాంటి ఘోరాలు చాలా ఎక్కువ అయ్యాయి. దయచేసి కుటుంబ సభ్యులు ఒక్కసారి ఆలోచించి ఇలాంటి సంఘటనలు చేసేటప్పుడు సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. జైపాల్ యాదవ్ వెంట కాటన్ మిల్ యూనియన్ అధ్యక్షులు సూర్య ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బావాండ్ల మధు, మార్కెట్ మాజీ చైర్మన్ బాలయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం టి యు డబ్ల్యు జె ఐజేయూ ఆధ్వర్యంలో ఈ నెల 10న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో నిర్వహించనున్న మెగా హెల్త్ క్యాంపు ను విజయవంతం చేయాలని ఐజేయూ కల్వకుర్తి నియోజకవర్గ కార్యదర్శి కస్తూరి శ్రీనివాస్ అన్నారు. కల్వకుర్తిలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐ జే యూ, యశోద ఆసుపత్రి మలక్ పేట (హైదరాబాద్) సంయుక్త ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యూనియన్లకు అతీతంగా జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న ప్రతి ఒక్క జర్నలిస్టుతో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని సంకల్పంతో ఐ జేయూ మహోన్నత నిర్ణయం తీసుకుందని, అందులో భాగంగా జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతున్న మిత్రులతో పాటు, వారి కుటుంబ సభ్యులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలన్న సంకల్పం తీసుకుందని శ్రీనివాస్ తెలిపారు. సమాజ వృద్ధి కోసం పనిచేస్తున్న జర్నలిస్టులు అనారోగ్య సమస్యలు, మానసిక ఒత్తిళ్లకు అనునిత్యం గురవుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన



పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ సమాజంలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్యం గురించి గతంలో ఏ సంఘం పట్టించుకున్న పాపాన పోలేదని, అయితే ప్రస్తుతం ఐజేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్ణయం తీసుకోవడంపై ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 10న ఉదయం 9:00 నుంచి ప్రారంభం కానున్న హెల్త్ క్యాంపు సదుపాయాన్ని కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన అన్ని పత్రికలు, టీవీలు, సామాజిక మాధ్యమాల్లో పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులు, వారి కుటుంబ సభ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కస్తూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఐజేయూ కల్వకుర్తి మండల అధ్యక్షుడు జహీర్, సీనియర్ నాయకులు రవి, బాలయ్య, శివశంకర్, నందు, ఆంజనేయులు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

- బిడ్డ ఎదుగుదలకు పోషకాలు కలిగిన ఆహారం అందించాలి
- అంగన్వాడీ టీచర్ అలివేల

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో శనివారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన నరేందర్ రెడ్డి కూతురు జశ్విత కు అంగన్వాడి టీచర్ అలివేల పిల్లలు, తల్లుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు కావాల్సిన పోషకాలు కలిగిన ఆహారాన్ని అంగన్వాడి కేంద్రాల్లో అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కవిత లావణ్య అనూష కాలనీవాసులు తదితరులు ఉన్నారు.




# ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలో కనకదుర్గ సెంటర్ వద్ద గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది నరేంద్ర మోదీ కేంద్రం ప్రభుత్వం ఇటీవల దీపావళి కానుకగా పేద మధ్య తరగతి కుటుంబం లను దృష్టి లో ఉంచుకొని జీఎస్ టి స్లాబ్ లను సవరించి నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాల పైన పన్ను 18%, 12% నుంచి, 5%, 0% మేర భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించినందున బిజెపి చిట్యాల పట్టణ కేంద్రంలో పాలాభిషేకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ బీజేపీ రాష్ట్ర నాయకులు రుద్రవరం లింగస్వామి బీజేపీ సీనియర్ నాయకులు చికిలం మెట్ల అశోక్ కన్నీబోయిన మహాలింగం యాదవ్ పల్లె వెంకన్న బోడిగె అశోక్ గంజి గోవర్ధన్ జయరాపు రామకృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి కందటి చంద్రారెడ్డి దామరోజు నాగరాజు నల్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## నేత పరిశ్రమలను సందర్శించిన విద్యార్థులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం నేరడ గ్రామంలోని నేత పరిశ్రమలను పట్టణానికి చెందిన ఆక్స్ఫర్డ్ విద్యార్థులు శనివారం సందర్శించారు. పవర్ లూమ్స్, హ్యాండ్లూమ్స్ పద్ధతుల్లో బట్టలు తయారయ్యే విధానాన్ని విద్యార్థులు ఈ సందర్భంగా తెలుసుకున్నారు. తరగతి గదుల్లో బట్టలు తయారు చేసే విధానాన్ని వినడం ద్వారా తెలుసుకున్న విద్యార్థులు దానిని ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా బట్టల తయారీపై వారు మరింత అవగాహనను ఏర్పరచుకున్నారు. పాఠశాల విద్యార్థులకు నేత కార్మికుడు మిరియాల ప్రభాకర్ బట్టల తయారీ విధానం గురించి వివరించారు. పత్తి వడకడం, నూలు తయారు చేయడం, కండెలు పట్టడం, బట్ట నేయడం గురించి ఆయన విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. పవర్ లూమ్ తో పాటు, మగ్గం పై వస్త్రం తయారీ విధానాలనులను విద్యార్థులు తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని ఉదయ సముద్రం ప్రాజెక్టుని విద్యార్థులు సందర్శించారు. వ్యవసాయ ఆధారిత రిజర్వాయర్ కావడంతో దాని ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయ సిబ్బంది బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, పెద్ది పద్మ, నమ్ముల ఆనంద్ కుమార్, భిక్షం రెడ్డి, షమీమ్ ఉన్నీసా బేగం, పి సంతోష, ఎస్ జ్యోతి.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక హర్షనియం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్ గా పని చేస్తున్న దొడ్డికైలాసం జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్ గా ఎంపికయ్యారు. ఈ అరుదైన గౌరవం మా పాఠశాలకు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ము,విద్యా కమిటీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్ ఆధ్వర్యంలో,ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ , ఉపాధ్యాయుల బృందంతోకలిసి ఘనంగా సన్మానించడం జరిగినది.. భావితరాల భవిష్యత్తు ఉపాధ్యాయుల పైనే ఆధారపడి ఉందని, ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని, తల్లి తండ్రి తర్వాత విద్యార్థులకు వారి భవిష్యత్తు ను తీర్చిదిద్దే ఉపాధ్యాయులని ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులు యొక్క భవిష్యత్తుకు బాటలు వేసి ఉన్నత స్థాయి ఎదిగేలా నిరంతర శ్రామికుడు ఒక ఉపాధ్యాయుడే. విద్యార్థుల్లో ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికి తీసే ఏకైక వ్యక్తి గురువే అని, సమాజ భవిష్యత్తు సజావుగా సాగాలంటే అది ఒక గురువు చేతిలోనే ఉంటుందని మారుతున్న కాల అనుగుణంగా బోధన విద్యార్థులకు బోధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లుకేందర్ రెడ్డి , లచ్చిరెడ్డి, బ్రహ్మయ్య, యశోద రా రెడ్డి, విజయ లక్ష్మీ, యాదగిరి రెడ్డి, సంతోష, వెంకటేశం ,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు



# యూరియా కొరతను నివారించాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రైతులు వేసిన పంటలకు సరిపడా యూరియా అంధక డీలర్ షాపుల వద్ద ఎదురుచూసే దుస్థితి వచ్చిందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం విమర్శించారు శనివారం నాడు చిట్యాల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి జూన్ నెల నాటికే 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాల్సి ఉన్న కేవలం నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసి ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వకపోవడం వల్ల తీవ్రమైన యూరియా కొరతను తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్నారని అన్నారు పెండింగ్ లో ఉన్న 5 లక్షల మెట్రిక్ టన్నులతో పాటు ఈ రెండు నెలల కాలంలో రైతాంగానికి అవసరమున్న యూరియాను కూడా కలిపి ఇవ్వాల్సినటువంటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్షత పూరితమైనటువంటి ధోరణితో బిజెపి పాలిత రాష్ట్రాలకు ఎక్కువగా అందిస్తూ తెలంగాణ రాష్ట్రంపై వివక్షత చూపిస్తూ కావలసినంత యూరియాను ఒకేసారి అందించకుండా విడతల వారీగా ఇవ్వడంతో ఎప్పుడు వస్తుందో యూరియా అని రైతాంగం




యూరియా కోసం ఎదురుచూసే విధంగా బిజెపి సర్కారు చేస్తుందని విమర్శించారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటాను ఒకేసారి దిగుమతి జయించి యూరియా కొరత లేకుండా రైతాంగ సమస్యలను పరిష్కరించి వ్యవసాయ పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అయితే రాజు నరసింహా నాయకులు అవిశెట్టి శంకరయ్య మాదిరబోయిన వెంకన్న చిరబోయిన గట్టయ్య బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మికుడి ప్రాణాలు కాపాడిన తోటి గీత కార్మికులు





**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం గ్రామంలో గీత కార్మికుడు పెద్ద చంద్రయ్య గౌడ్ (55) రోజువారీగా తాడిచెట్టు ఎక్కి వృత్తిరీత్యా కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదవశాస్తూ జారీ కిందపడిపోతుండగా అక్కడే ఉన్న ఐదుగురు గీత కార్మికులు సాహసం చేసి ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ అతనిని కాపాడి ప్రాణం పోశారు.కుటుంబ సభ్యులు స్థానికులు వారి సాహసాన్ని మెచ్చుకొని సలాం గౌడన్న అంటూ ప్రశంసలు కురిపించారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా నర్సింహా రావు




**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని అఖినేపల్లి మల్లారం (ఎంపి.యుపిఎస్) మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. నరసింహ రావు ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గురుపూజోత్సవంలో ములుగు మార్కెట్ చైర్మన్ రేగా కళ్యాణి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని తీసుకున్నారు.మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన నరసింహ రావు అఖినేపల్లి మల్లారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తూ సాంఘిక శాస్త్రం బోధిస్తున్నారు.నరసింహ రావు పాఠశాలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు చక్కటి బోధనను అందిస్తూన్నందుకుగాను ఉత్తమ అవార్డును అందుకుంటున్నారు. వృత్తిపట్ల నిబద్ధతగా పని చేస్తూ విద్యార్థుల ప్రేమను,అధికారుల మన్నలను పొందుతున్నారు.నరసింహ రావు కు ఉత్తమ అవార్డు రావడం పట్ల తోటి ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,విద్యార్థుల తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.


## తెలుగు రాష్ట్రాల్లో రజక స్త్రీలకు రక్షణ కరువైంది సర్దార్ గోపి రజక

**శ్రీకాకులం కొత్తవలస ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం ? వెంకటయ్య**

**రజక వృత్తిదారులకు జీవిత భీమా కల్పించాలి ? అశోక్**

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 06(క్రైమ్ మిర్రర్):** ప్రజాసంక్షేమ ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన వారు కోటి మహిళా కళాశాల పేరు మార్చి వీరనారి చాకలి ఐలమ్మ కోటి మహిళా విశ్వవిద్యాలయం అని ప్రకటించి తన చిత్తశుద్ధిని చాటుకున్నారని గోపి రజక అన్నారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు వెంకటప్ప అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రజక వృత్తి చేస్తున్న మహిళలకు భద్రత లేకపోగా వారిపై హత్యలు అత్యాచారాలు చేస్తున్న సంఘటనలు అడపాదడపా రాష్ట్రంలో చూస్తున్నాం అంతే కాకుండా అగ్రకులాల వారి ఇంట్లో ఉతకడానికి వెళ్ళినప్పుడు కొన్ని సందర్భాల్లో దొంగతన ఆరోపణ కేసులు కూడా పెడుతున్నారు కాబట్టి వృత్తి చేస్తున్న మహిళలకు భద్రత కల్పించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా కొత్తవలసలో రజక మహిళను హత్య చేయడమే కాక మొత్తం కుటుంబాన్ని తీవ్రంగా కొట్టడం జరిగింది పోలీసులు నిందితులపై కేసులు నమోదు చేయకుండా కాలయాపన చేయడం దేనికి సంకేతం సమాజంలో సేవా చేసే మాకు రక్షణ లేకపోవడం చాలా విడ్డురంగ ఉందన్నారు.వృత్తికి తగ్గ ఫలితం రావడం లేదు కాబట్టి మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ మాట్లాడుతూ కులవృత్తి చేస్తున్న ఇంటి యజమాని చనిపోతే జీవిత భీమా కింద 10 లక్షల రూ.లు కుటుంబానికి ఇవ్వాలని కోరారు. రజక మహిళలు చైతన్యం కావాలని పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీమప్ప,హన్మంతు, మహిపాల్, శ్యామప్ప , విఠల్, కిష్టప్ప, బసప్ప సాయిలు, నర్సిములు, ఆనందమ్మ ,మణమ్మ, రుక్కమ్మ, కాసమ్మ సుందరమ్మ, చంద్రమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు





## తుంగపాడులో గణేష్ నిమజ్జనం సందడి


**మిర్యాలగూడ, సెప్టెంబర్ 6 (క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు గ్రామంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం భక్తుల ఉత్సాహంతో సందడిగా జరిగింది. పల్లె వాతావరణం పండుగ శోభను అందించగా, శోభాయాత్రలో చిన్నా, పెద్దా తేడా లేకుండా గ్రామస్తులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పుల మోత, నృత్యాలు, భక్తి గీతాలతో ఊరంతా సందడి కాసింది. అంకితభావంతో శివనంది వద్దకు గణనాథుడిని నిమజ్జనం చేస్తూ భక్తులు గోసంలు నినదించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల నిమిత్తం పోలీసులు, గ్రామ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. గ్రామం అంతా ఏకశ్రేణి వాతావరణంలో గణనాథుడిని నిమజ్జనం చేయడంతో తుంగపాడు పల్లె పండుగ మూడ్‌లో నిండిపోయింది.

## మాసానిగూడ హనుమాన్ మందిరం గణేషుని నిమర్జనం కార్యక్రమం

**7,20,000 వేళకు కైవసం చేసుకున్న మండల కురుమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీశైలం యాదవ్**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి మండల పరిధిలోని మాసాని గూడ గ్రామంలో హనుమాన్ మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన బొజ్జ గణపయ్యకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు కురుమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ప్రత్యేక పూజల్లో పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయాల ప్రకారం పండుగలను జరుపుకోవడం మనందరి బాధ్యత. అని అన్నారు. అనంతరం హనుమాన్ మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని లడ్డువేలం పాటలో పాల్గొని (7,20,000/- ) రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్న మాసాని కూడా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం యాదవ్



# వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర నిర్వహణ ........ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు**

**గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం సెప్టెంబర్ 6(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్రను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి గాంధీ చౌక్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించాలని, 9 రోజుల పాటు భక్తితో నవరాత్రి ఉత్సవాలను చేశామని అన్నారు. గణేష్ శోభా యాత్ర వైభవంగా జరిగేందుకు జిల్లా కలెక్టర్ పోలీస్ కమీషనర్, మేయర్, మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఖైరతాబాద్ మహా గణేష్ శోభా యాత్ర ముగిసి గంగమ్మ తల్లి ఒడ్డుకు చేరుకుందని, ప్రస్తుతం ఖమ్మం నగరంలో శోభాయాత్ర ప్రారంభమవుతుందని అన్నారు. గణేష్ దయవల్ల రాష్ట్రంలో మంచి వర్షాలు పడి పంటలు బాగుండాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే శక్తి ఆ గణనాథుడు ముఖ్యమంత్రికి ఇవ్వాలని కోరారు. ఖమ్మం జిల్లా పరిపాలన రాష్ట్రానికి ఆదర్శంగా ఉండేలా కలెక్టర్ నేతృత్వంలో నడపడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరానికి మంచి కార్యక్రమాలు చేసిన కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. గత సంవత్సరం మున్నేరు నదికి భారీ వరదలు వచ్చి ఖమ్మం ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, గణనాథుని దయవల్ల బాగా పని చేసి ప్రాణ నష్టం జరగకుండా, అన్ని సౌకర్యాలు కల్పించి పెద్ద ఎత్తున పునరావాస కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వినాయకుడి ఆశీర్వాదంతో నగరంలో ప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి, రిటైనింగ్ వాల్, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అనేక అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలని మంత్రి ఆకాంక్షించారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపు కోవాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దని అన్నారు. సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు, అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు ముగించుకుని గణనాథులు నిమజ్జనానికి సిద్ధం అయ్యాయని, మంత్రి ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోటు పాట్లను భర్తీ చేశామని అన్నారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అధికారులకు సంపూర్ణ సహకారం అందించాలని, ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజల మీద విఘ్నేశ్వరుని ఆశీర్వాధం ఉండాలని ప్రజలందరికీ సుఖసంతోషాలు అందాలని ప్రార్థిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకోల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# ప్రథమ పూజలు అందుకునే గణనాథుడు ప్రజలందరిని చల్లగా చూడాలి

**పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** ప్రథమ పూజలు అందుకునే గణనాథుడు ప్రజలందరిని చల్లగా చూడాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 20, 16సి వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి జగద్గిరిగుట్ట సీఐ నరసింహ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహ ని, శ్రీధర్ రెడ్డినీ ఇతర నాయకులను వినాయక మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు . ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చాలా వరకు నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందరూ ఆ స్వామి వారిని భక్తిభావనతో ప్రశాంత వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనతో పాటు పది మందికి సహాయపడే విధంగా అలవర్చుకోవాలని శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర రెడ్డి,మాయ రాజయ్యగంగుల రాజి రెడ్డి, పర్వతాలు యాదవ్, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాలనర్సయ్య, ఎడ్ల సంపత్ రెడ్డి,మల్లేశ్ యాదవ్, డాకురి అక్కిరెడ్డి,కర్ల తిరుపతి రెడ్డి, శరత్ రెడ్డిసాయి, బి వి కే శ్రీకాంత్,దొడ్ల సాయిరెడ్డి, సంతోష్, సుభోద్, అవినాష్, జగన్ మోహన్ రెడ్డి, అశోక్, పవన్, వెంకట్ రెడ్డి,క్రాంతి, నవీన్ రెడ్డి, శివ, రంగా రెడ్డి, హరీష్, సాయిబాబ, సత్యప్రసాద్, స్కైలాబ్, ఉదయ్, ప్రశాంత్, రాజేంద్ర, వంశీ, వివేక్, నవీన్, భరత్,సింహ, రమణ్, షణ్ముఖ చారి రామ్ సింగ్,నిమై,సాయినాథ్, లక్ష్మమ్మ యాదవ్, కవిత, సంధ్య,భూ లక్ష్మీ నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా పండుగలు చేసుకోవడం గర్వకారణం

**పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రారెడ్డి**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** కులమతాలకు అతీతంగా పండుగలు చేసుకోవడం గర్వకారణంగా ఉందని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బస్తీలోని రోడ్ నెంబర్ 10 బి బ్లాక్ లో నెక్సజన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని నిమజ్జన వేడుకల్లో భాగంగా నవరాత్రులు పూజించబడిన లడ్డు వేలం పాటలో కులమతాలకు అతీతంగా ఆన్సర్ కుటుంబ సభ్యులు 1,10,000/-(ఒక లక్ష పదివేల రూపాయలకు) లడ్డును కైవసం చేసుకుని ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరిచారు. కార్యక్రమంలో డి. నాగేందర్, రవి, అఖిల్ ,చింటూ, సుమన్, సాయికిరణ్ రెడ్డి , స్థానిక నేతలు, సభ్యులు పాల్గొన్నారు.



# గణపయ్యకు ఘనంగా పూజలు నిర్వహించిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్

**200 మంది మహిళలచే ఘనంగా కుంకుమార్చన**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథుని పూజలు ఘనంగా నిర్వహించారు. సుమారు 200 మహిళలుచే కుంకుమార్చన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ రోజా దేవి రంగారావు ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి 200 మహిళలకు శాలువలతో సన్మాన కార్యక్రమము నిర్వహించారు. కనివిని ఎరుగని రీతిలో మహిళలకు, కాలనీవాసులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్ రావు, శ్రీధర్ రావు, చంగల్ రెడ్డి, శ్రీనివాసరావు, జలంధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సుభాషిని, మంజుల, అన్నపూర్ణ, లక్ష్మి, శ్రీవాణి, కరుణ లత, ప్రతిరోజు ఎంతో ఓపికగా స్వామి వారికి సేవలు చేశారని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. అనంతరం కాలనీ భక్తులు యూత్ కమిటీ



సభ్యులు కమిటీ సభ్యులకు పూజారి కిరణ్ పంతులు కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నవరాత్రుల్లో పాల్గొన్న కాలనీవాసులకు ప్రజానీకానికి భక్తులకు జె పురంధర్ రెడ్డి అధ్యక్షులు పేరుపేరునా చేతులెత్తి నమస్కారాలు తెలియజేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం శోభయాత్రలో పాల్గొన్న కెఆర్ సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవిచరణ్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠాపన చేసిన గణనాథుడి వద్ద శుక్రవారం రోజు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న కుమారుడు కెఆర్ సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవిచరణ్ అనంతరం స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు తీసుకొని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని వేడుకున్నారు. గణపతి నిమర్జన శోభాయాత్ర సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ నిర్వహించిన ఉట్ల కార్యక్రమాన్ని వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో గెలుపొందిన వారికి వారి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు. అనంతరం సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, యువజన సంఘం సభ్యులు ,వినాయక ఉత్సవ



కమిటీ సభ్యులు... ముఖ్యఅతిథిగా హాజరైన కర్నె రవిచరణ్ ని ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణేష్ నిమర్జోత్సవాలు సంస్కృతి ,సాంప్రదాయాలనూ ప్రతిబింబించేలా ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం శోభయాత్ర కార్యక్రమంలో భాగంగా మహిళా భక్తులు ఆడే వివిధ దాండియా, కోలాటపు ఆటలను తిలకించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం, యువజన సంఘం,వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ,మహిళ భక్తులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా విడుదల...

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని 12 ఎంపీటీసీ,1 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితాను మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక జడ్పిటిసి 12 ఎంపీటీసీ స్థానాలకు గాను 29 గ్రామ పంచాయతీల్లో 61 పోలింగ్ బూత్ లను గుర్తించి, వాటి వివరాలను ముసాయిదా ఓటర్ల జాబితా ను మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు బోడుపైన ఉంచామన్నారు.విషయంలో ఏమైనా అభ్యంతరాలు, సలహాలు ఉంటే ఈ నెల 8 తేదీ లోపు కార్యాలయంలో తెలుపాలని కోరారు. మండలంలో మొత్తము18316 పురుషుల, 18631



మహిళా ఓటర్ల తో కలిసి మొత్తము 36947 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో కిష్టయ్య పాల్గొన్నారు.

# మహాగణపతి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**బాలానగర్, సెప్టెంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** విఘ్నేశ్వరుడి చల్లని చూపు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఈ బ్లాకు ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని (ఎన్.టి.ఆర్ నగర్) మహా బలి టీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, డివిజన్ ఓబీసీ చైర్మన్ నరేష్, డివిజన్ ఉపాధ్యక్షుడు మాదారిశ్రీనివాస్, మణికంఠ, ఉదయ్ కుమార్, శ్రీకాంత్, వినోద్, హరి కృష్ణ, కార్తిక్, కన్నయ్య, భారత్ తదితరులు పాల్గొన్నారు.





# శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమర్జనం

**90 వేలకు లడ్డును కైవసం చేసుకున్న గడ్డం అరవింద్**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పద్మనగర్ ఫేస్- 2 లో రోడ్ నెంబర్ 18 లో శివసేనయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిది రోజుల గణేష్ నవరాత్రి వేడుకల్లో విశేష పూజలు అందుకున్న శివసేన యూత్ అసోసియేషన్ వినాయకుని లడ్డు వేలం పాటలో గడ్డం అరవింద్ రూ.90 వేలకు పాటలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం లడ్డును కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం యూత్ అసోసియేషన్ సభ్యులు గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. గణనాథుని యొక్క ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని తెలిపారు. గణేష్ నిమర్జనానికి సహకరించిన యూత్ సభ్యులందరికీ మరియు మహిళలకు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గణేష్ నిమజ్జనం శోభయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో ఆట పాటలతో చిన్నారుల నృత్యాలతో బ్యాండ్ మేళాల తో ఊరేగింపు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బ్రిజేష్ కుమార్ మిశ్రా, వెంకటేష్, మహి పటేల్, విశ్వ, సాత్విక్, సతీష్ ,శ్రీశాంత్, శశి, తరుణ్, నిర్వాన్, శేషు,వరుణ్,శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# మండల బెస్ట్ టీచర్ గా రాజేశ్వరి

**వివరాలు వెల్లడించిన మండల విద్యా అధికారి, ఎస్సీ ఎస్టీ కమిషన్ స్టేట్ చైర్మన్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రాజేశ్వరి ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట్ భూంపల్లి మండల విద్య అధికారి అంజా గౌడ్, ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల వివరాలను వెల్లడించారు. సిద్దిపేట జిల్లా, అక్బర్ పేట్బి భూంపల్లి మండలం, భూంపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు గా బాధ్యతలు నిర్వహిస్తున్న రాజేశ్వరి బెస్ట్ టీచర్ గా గుర్తింపును పొందారు. 8 సంవత్సరాలలో పాఠశాలలో ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తూనే పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు.8 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమె మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయింది. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవం అని అన్నారు. పాఠశాల విద్యల్లో తాను మరింత గౌరవప్రదంగా పనిచేస్తానని వెల్లడించారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ సెప్టెంబర్6 న్యూస్:** కమాన్పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి 137 జయంతి వేడుకలనుఘనంగా జరుపుకోవడం జరిగింది పిల్లలు ఉపాధ్యాయులు గా మరి పాఠాలను బోధించడం జరిగింది రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరంపాఠశాల ప్రిన్సిపాల్ వినయ్ కుమార్ సౌమ్య గారు మాట్లాడుతూ డాక్టర్ రాధా కిషన్ ఉపాధ్యాయ వృత్తి నుండి అంచలంచలుగా ఎదుగుతూ దేశంలో ఉన్నతమైన రాష్ట్రపతి పదవి చేపట్టి ఆ పదవికి వన్నెల ఎన్నో తెచ్చారని ఆయన సేవలు మరువలేమని కొనియాడారు ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకొని యువత విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు మనదేశంలో ఉపాధ్యాయుల వృత్తి ఎంతో గొప్పదని పిల్లలు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్వీన్, వాయిదా, మౌనిక, సంధ్య, శిరీష, విజయలక్ష్మి, స్పందన, రవళి, చంద్రలేఖ, శరణ్య, రవీందర్, కుమారు తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ యూత్ శోభాయాత్రలో పాల్గొన్న

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో హనుమాన్ యూత్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శోభయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ శోభాయాత్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి శోభయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బచ్చనగోని కిరణ్ యాదవ్, వీరమల్ల శీను గౌడ్, దూసరి వెంకటేష్ గౌడ్, హనుమాన్ యూత్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చింతల గణేష్, పల్లె ఆనంద్ గౌడ్, మారగోని శంకర్ గౌడ్, బద్దుల మురళి యాదవ్, పందుల యాదగిరి గౌడ్, ఆవుల రాజు



యాదవ్, పందుల కార్తీక్ గౌడ్, బత్తుల శివశంకర్ యాదవ్, రాసాల మధు సాగర్, వీరమళ్ల కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# దొరికిన పర్స్ బాధితునికి అందించిన 1 టౌన్ పోలీసులు

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ సెప్టెంబర్ 6 న్యూస్ :** గాంధీ చౌక్ వద్ద పోగొట్టుకున్న పర్స్ ను ఈరోజు బాధితునికి క్షేమంగా అందజేసినట్లు గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి తెలిపారు. గాంధీ చౌక్ వద్ద నిన్న రాత్రి గణేష్ నిమజ్జనం విధులలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ సతీష్ - 4552 కి రోడ్ పై పర్స్ దొరకగా అందులో ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా వివరాలు తెలుసుకొని ఫోన్ ద్వారా సమాచారం అందించి పోలీస్ స్టేషన్ పిలిపించి ఆధార్ కార్డు ఆధారంగా చెక్ చేసి పర్స్ లోని 1500 నగదు, ఆధార్, బ్యాంకు కార్డ్స్, డ్రైవింగ్ లైసెన్స్ లను శ్రవణ్ కుమార్, కాకతీయ నగర్ కి అప్పగించినట్లు సీఐ తెలిపారు. సీఐ కానిస్టేబుల్ సతీష్ ని ప్రత్యేకంగా అభినందించారు.




# శివాజీ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిమర్జన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మండలం పర్వేద గ్రామంలో శివాజీ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిమర్జనం కార్యక్రమం ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో తెలుగు సాంప్రదాయాల ప్రకారం పండుగలను జరుపుకోవాలని అన్నారు.



# శంకర్ పల్లి లో సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** తొలిపూజాల దేవుడు శ్రీ గణనాధుని నిమజ్జనం సందర్బంగా శనివారం నాడు శంకర్ పల్లి సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానక చెరస్తా లోను విజయ పాల షాప్ వద్ద భక్తులకు పులిహోర పంచడం జరిగింది




# రూ.77000 పలికిన వెలిమినేడు బొడ్రాయి లడ్డు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని బొడ్రాయి చౌరస్తా వద్ద ఉన్న వినాయకుని లడ్డు రూ. 77000లకు బుట్టి లక్ష్మీనర్సు పుల్లమ్మ దక్కించుకున్నారు. బొడ్రాయి లడ్డుకు చాలా విలువ ఉంది. ఈ లడ్డు తీసుకున్న వారికి అంతా మంచి జరగడంతో పోటీ పెరిగింది. లడ్డుకున్న విశిష్టతతో చాలా మంది పోటీ పడ్డారు. దీంతో న్యూఆదర్శ యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ లడ్డు విలువ ఇలాగే పెరిగి తీసుకున్న వారికి అంత మంచి జరగాలని సభ్యులు కోరుకున్నారు.

# మహిమగల లడ్డు బాలాపూర్ గణనాధుని లడ్డు

- **35 లక్షలతో రికార్డు సృష్టించిన బాలాపూర్ గణనాధుని లడ్డు**
- **నాడు 450 నుండి 35లక్షలకు చేరిన లడ్డు**
- **ఆరేళ్ల ప్రయత్నం నేడు ఫలించింది : లడ్డు గ్రహీత లింగాల దశరథ గౌడ్**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బాలాపూర్ గణనాధుని లడ్డు ఏటేటా కొత్త రికార్డులు సృష్టిస్తూ ఈ వినాయక చవితితో 35 లక్షలతో కొత్త రికార్డు సృష్టించుకుంది. బాలాపూర్ లోని గణనాధుని కి పూజలు నిర్వహించిన అనంతరం గణనాథుని లడ్డుకి నిర్వహించిన వేలంపాటలో 38 మంది పాల్గొనగా కర్మన్ ఘాటుకు చెందిన లింగాల దశరథ గౌడ్ 35 లక్షలతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బాలాపూర్ గణనాధుని లడ్డును సొంతం చేసుకోవడం జరిగింది. 2019 నుండి ఆ గణనాధుని లడ్డు కోసం ప్రయత్నం చేస్తున్నానని ఆ గణనాధుడు ఈ సంవత్సరం తనపై కరుణ చూపాడని తెలిపారు. లడ్డును పొందిన వెంటనే ఉత్సవ సమితి సభ్యులకు 35 లక్షల డబ్బులను అందజేశారు. 1994 సంవత్సరంలో గణనాధుని లడ్డు వేలంపాటలో 450 తో ప్రారంభమై వేల నుండి లక్షల్లోకి చేరుకుంది. బాలాపూర్ లడ్డు మహిమగల లడ్డు అని ప్రజల విశ్వాసంతో ఏటేటా లడ్డు లక్షలతో రికార్డు ధర పలుకుతోంది. గత సంవత్సరం ఆ వినాయకుని లడ్డును 30 లక్షల ఒక వెయ్యితో కొలను శంకర్ రెడ్డి లడ్డును సొంతం చేసుకోవడం జరిగింది. గణనాధుని లడ్డు వేలం పాట శోభయాత్రకు వేలాదిగా భక్తులు తరలిరాగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. వేలంపాట ద్వారా వచ్చిన డబ్బును అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చిస్తున్నామని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు.

